# సమైక్యత భారతంలో అంతర్ రాష్ట్ర వివాదాలు

## (ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా)

అవిచ్ఛిన్న సమైక్య భారతంలో విచ్ఛిన్నకర ఆలోచనల రాష్ట్రాలు' ఉన్నాయన్న డా: బి ఆర్ అంబేద్కర్ భావనలను నేటి 'అంతర్ రాష్ట్ర సరిహద్దు వివాదాల'ను నిజం చేస్తున్నాయి. జాతీయ సమైక్యత సాధనకు ఉపకరించాల్సిన రాష్ట్రాలు, పలు కారణాలతో విభేదించడం, ప్రజల్లో స్థానిక భావనల అగ్నికి ఆజ్యం పోయడం అతి ప్రమాదకరంగా మారుతున్నది. పాకిస్థాన్, చైనా లాంటి పలు పొరుగు దేశాల సరిహద్దు వివాదాలతో నిత్యం మన త్రివిధ దళాలు పోరాటం చేయడం, ప్రాణాలు కోల్పోవడం చూస్తున్నాం. దేశ బాహ్య సరిహద్దులను రక్షించుకుంటున్న భారతానికి అంతర్ రాష్ట్ర వివాదాలు చుట్టు ముట్టడం అత్యంత ప్రమాదకరంగా మారింది. 'భిన్నత్వంలో ఏకత్వానికి' ప్రతీక అయిన భారతం నేడు అదే కుల మత భాషా ప్రాంత వర్ణ వర్గ జాతి విభేదాలతో సమైక్య భావాలకు తూట్లు పొడవడం, స్వప్రయోజనాలకు పట్టం కట్టడం, స్వార్థ భావనను పోషించడం, జాతీయతా భావాలకు చరమగీతం పాడడం, సామరస్యాన్ని పణంగా పెట్టడం అతి దురదృష్టకరంగా మారుతోంది. ఇటీవల బయట పడ్డ అస్సాం-మిజోరామ్ సరిహద్దు వివాదంలో రెండు రాష్ట్రాల సాయుధ బలగాలు కాల్పుల వరకు వెళ్ళడం, పోలీసులు ప్రాణాలు అర్పించడం ఆశ్చర్యాన్ని, ఆందోళనను కలిగిస్తున్నది. 1979 నుంచి ఈశాన్య రాష్ట్రాల సరిహద్దు వివాదాల పోరులో 157 మంది ప్రజలు ప్రాణాలు వదలడం అత్యంత విచారకరం. వసుధైక కుటుంబ భావనలు బలపడుతున్న అమృతోత్సవ వేళ రాష్ట్రాల మధ్య వివాదాలు చెలరేగడం, రాష్ట్రాల పునర్విభజన సమయంలో స్పష్టతలు కొరవడడం, రాజకీయ పార్టీల కుర్చీలాటలో వివాదాలకు ఊతం ఇవ్వడం హాస్యాస్పదంగా తోస్తున్నది. నేటి సువిశాల భారతంలో ముఖ్యమైన అంతర్ రాష్ట్ర వివాదాల లోతుల్లోకి వెళ్ళి పరిశీలిద్దాం.

### అస్సాం-మిజోరామ్ వివాదం :

ఇటీవల కేంద్ర హోం మంత్రి మాట్లాడుతూ 'భారత్‌లోని ఒక అంగుళ భూభాగాన్ని కూడా చైనా లాంటి పొరుగు దేశాలకు వదిలేదు లేదు' అంటూ మన భారత మనోగతాన్ని పొరుగు శత్రువులకు వినిపించారు. అదే సమయంలో తన పార్టీకి చెందిన అస్సాం ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'తమ రాష్ట్రానికి చెందిన ఒక అంగుళం భూభాగాన్ని తాము వదులు కోవడానికి సిద్ధంగా లేదని, ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని' తెలుపడం కూడా విన్నాం. ఇలాంటి అంతర్ రాష్ట్రాల వివాదాలు కాల్పుల వరకు వెళ్ళడం, ఐదుగురు అస్సాం పోలీసులు మరణించడం సిగ్గు చేటని విజ్ఞత కలిగిన పౌరులకు అర్థం అవుతున్నది. బ్రిటీష్ కాలం నుంచి నేటి వరకు నెలకొన్న 'బరాక్ లోయ – లుషాయ్ హిల్స్' ప్రాంతం అస్సాం-మిజోరామ్‌ల మధ్య సరిహద్దు వివాదానికి కారణం అవుతున్నది. బ్రిటీష్ కాలంలో మిజోరామ్‌ను 'లుషాయ్ హిల్స్'గా కూడా పిలిచేవారు. 1950లో అస్సాం రాష్ట్రం ఏర్పడింది. 1987లో జరిగిన పుర్విభజనలో మిజోరామ్‌తో సహా ఈశాన్య రాష్ట్రాలు ఏర్పడడం, అస్సాంలోని కొంత భూభాగం ఇతర కొత్త రాష్ట్రాల్లోకి వెళ్ళడంతో అంతర్ రాష్ట్ర వివాదాలు ప్రారంభమైనాయి. 1875 నోటిఫికేషన్ ప్రకారం లుషాయ్ హిల్స్, చచ్చర్ ప్రాంతాలు నిర్వచించబడ్డాయి. 1933 నోటిఫికేషన్‌లో లుషాయ్ హిల్స్, మణిపూర్‌ల మధ్య సరిహద్దు ఏర్పడింది. 1875 నోటిఫికేషన్ ప్రకారం నడవాలని మిజోరామ్, 1933 నోటిఫికేషన్ ప్రకారం అంగీకరిస్తామని అస్సాం తమ సరిహద్దు వాదనలు వినిపిస్తున్నాయి. అస్సాం-మిజోరామ్‌ల మధ్య 164.6 కిమీ సరిహద్దు ఉన్నది. గత అర్థ శతాబ్దంగా నెలకొన్న వివాదాలు ఇటీవల బయట పడడం, వివాదస్పద భూభాగాన్ని 'నో మ్యాన్స్ ల్యాండ్'గా 'యథాస్థితి (స్టాటస్ క్వో )' కొనసాగించాలనే నిబంధన విధించబడింది. నేడు ఆ భూభాగం కోసమంటూ రెండు రాష్ట్రాలు అనునిత్యం గిల్లికజ్జాలు పెట్టుకుంటూ పోరాడుతున్న ఉన్నాయి.

### అస్సాం-మేఘాలయ వివాదం :

అస్సాం-మేఘాలయ రాష్ట్రాల మధ్య దాదాపు డజన్ ప్రాంతాల్లో (అప్పర్ తరబరీ, గజాంగ్ రిజర్వ్ ఫారెస్ట్, హహిమ్, బోక్లపర, కనపర-పిలాలగ్కట, రటచెర్ర, కమ్రూప్, చచ్చర్ లాంటి) సరిహద్దు వివాదాలు ఉన్నాయి. బ్రిటీష్ నిర్ణయం ప్రకారం నేడు అస్సాంలోని 'కర్బి ఆన్‌గ్లాంగ్' జిల్లాని 'మికిర్ హిల్స్' తమ భూభాగమని మేఘాలయ వాదిస్తున్నది. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న 884.9 కిమీ సరిహద్దు వివాదాలను శాంతియుతంగా చర్చలతో పరిష్కరించుకోవాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్ణయానికి రావడం హర్షదాయకం, అభినందనీయం. స్వల్ప వివాదాలు ఉన్న 6 సరిహద్దు ప్రాంతాలను వెంటనే పరిష్కరించుకుందామని ఏకాభిప్రాయానికి వచ్చారు. అధిక వివాదంలో లాంగ్‌పిహ్, బార్దుర్, నోగ్వా, మటముర్, దేశ్‌డెమెరియా, ఖాందులి ప్రాంతాలు చిక్కుకున్నట్లు తెలుస్తున్నది.

### అస్సాం-నాగాలాండ్ వివాదం :

అస్సాం-నాగాలాండ్ మధ్య 434 కిమీ పొడవైన సరిహద్దు ఉంది. అస్సాంలోని శివసాగర్, నాగావ్, జోర్హట్, ఉరిమ్‌ఘట్, గోల్‌ఘాట్ అటవీ ప్రాంతాలు నాగా హిల్స్‌లోకి వస్తాయని నాగాలాండ్ 1963 నుంచి వాదిస్తున్నది. 1968, 1979, 1985, 2007, 2014లో జరిగిన సరిహద్దు వివాదాల్లో హింసాత్మక ఘటనలు నమోదు అయ్యాయి. ఉరిమ్‌ఘట్ ప్రాంతంలోని గ్రామాల వందల ఇళ్లకు నాగాలాండ్ అల్లరి మూకలు నిప్పంటించడం గమనించాం. నేడు రెండు రాష్ట్రాలు యథాస్థితిని పాటిస్తూ, సామరస్య ధోరణితో చర్చలు జరిపి పరిష్కరించు కోవాలని తీర్మానించడం శుభ పరిణామంగా చెప్పవచ్చు.

### అస్సాం-అరుణాచల్ ప్రదేశ్:

ఈశాన్య రాష్ట్రాల పునర్విభజన జరిగినపుడు తమకు చెందాల్సిన అధిక భూభాగాన్ని అస్సాంలోకి చేర్చారని అరుణాచల్ వాదిస్తున్నది. అస్సాం, అరుణాచల్‌ల మధ్య 804 కిమీ సరిహద్దు ఉంది. 1987లో అరుణాచల్ ఏర్పడిన తరువాత కమిటీ సిఫార్సు ప్రకారం కొంత అరుణాచల్ ప్రాంతాన్ని అస్సాంకు మార్చాలని సూచిస్తూ, మరో భాగాన్ని అస్సాం నుంచి అరుణాచల్‌కు మార్చాలని సిఫార్సు చేసింది. స్థానిక ప్రజలు క్షేత్రస్థాయిలో, ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో నేటికీ పోరాటం చేస్తునే ఉన్నాయి.

### లధక్-జమ్ము కాశ్మీర్ :

ముస్లిమ్ జనాభా అధికంగా ఉన్న కార్గిల్ జిల్లాను లధల్‌లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ, తమ జిల్లాను జమ్ము కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో కలపాలని పోరాటం చేయడం చూస్తున్నాం. ఈ ప్రాంతంలో చైనా సరిహద్దు వివాదాల కన్న ఈ అంతర్గత పోరు అధికంగా బాధ పెడుతున్నది. లధక్‌లోని లేహ్ జిల్లాలో భౌద్ధమతస్థులు అధికంగా ఉన్నారు. లధక్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా అంగీకరించని చైనా పలు సమస్యలను సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నది. లధక్‌లో లేహ్ ప్రాంత భౌద్ధులు, కార్గిల్ ప్రాంత ముస్లిమ్‌ల మధ్య శాంతి నెలకొనడం కొంత కష్టంగానే తోస్తున్నది.

### లధక్ – హిమాచల్ ప్రదేశ్ వివాదం :

హిమాచల్‌లోని 'సర్చు' ప్రాంతానికి లధక్ వ్యాపారవేత్తలు చొరబడడంతో వివాదం మె?దలైంది. జమ్ము కాశ్మీర్ రాష్ట్రం ఉన్న సమయంలో మనాలీ-లేహ్ జాతీయ రహదారిలో లధక్ వెళ్ళే మార్గంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఉండేది. హిమాచల్‌లోని లహాల్, స్పిటి జిల్లాలకు లధక్‌లోని లేహ్ జిల్లా సరిహదులకు మధ్య కొంత కాలంగా వివాదాస్పద ఘటనలు జరుగుతున్నాయి. లేహ్, మనాలీ రహదారిలో సర్చు పట్టణం ఉంటుంది. రెండు నగరాల మధ్య ప్రయాణించే ప్రయాణీకులు సర్చులో స్వల్ప విరామం కోసం ఆగుతారు. పోలీస్ అవుట్ పోస్ట్ ఉండడంతో ప్రయాణికులకు అవాంతరాలు కలుగుతున్నాయి.

### హిమాచల్ ప్రదేశ్-హర్యానా వివాదం :

హిమాచల్ ప్రదేశ్‌లోని పారిశ్రామిక 'పర్వానూ' ప్రాంతం హర్యానాలోని 'పంచ్‌కుల' జిల్లాకు మార్చాలని హర్యానా ప్రభుత్వం అనాదిగా కోరుతున్నది. రెండు రాష్ట్రాల మధ్య అటవీ భూభాగ సరిహద్దు వివాదం కూడా కొనసాగుతున్నది. ఈ అటవీ ప్రాంతంలో 'ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన', పియంజియస్‌వై కింద రోడ్డు నిర్మాణానికి కూడా అంగీకారం రావలసి ఉంది.

### ఒడిసా – ఝార్ఖండ్ వివాదం :

ఒడిసాలోని 'కియోంఝర్' జిల్లాకు చెందిన 'జగన్నాథపూర్' గ్రామం పట్ల ఇరురాష్ట్రాలు పోరాడుతున్నాయి. కియోంఝర్ జిల్లా పర్వతాల్లో జనించిన 'బైతరణి' నదీ జలాల వినియోగంలో కూడా రెండు రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తున్నది. ఈ నదీ జలాలు అధికంగా ఒడిసా ప్రాంతాలకు, కొద్ది మె?త్తంలో ఝార్ఖండ్‌కు ఉపయోగపడుతున్నాయి.

### ఒడిసా-పశ్చిమ బెంగాల్ వివాదం :

'బాలసూర్' జిల్లాలోని 82 గ్రామాల పట్ల రెండు రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తున్నది. ఒడిసా రాష్ట్రంలోని 30 జిల్లాల్లో 08 జిల్లాలు సరిహద్దు వివాదంలో నలుగుతున్నాయి. ఒడిసాలోని ఇనుప ఖనిజ వనరులున్న 'మయూర్‌భంజ్' జిల్లా సరిహద్దుల్లో కూడా వివాదం నలుగుతోంది.

### ఒడిసా-ఛత్తీస్‌ఘడ్ వివాదం :

ఒడిసాలోని నాబరంగ్‌పూర్, జర్సుగూడ జిల్లాల్లోని కొన్ని గ్రామాల పట్ల రెండు రాష్ట్రాలు వివాదంతో ఊగుతున్నాయి. రెండు రాష్ట్రల జల వివాదాల పరిష్కారానికి 2018లో కేంద్ర ప్రభుత్వం 'మహానది జల వివాదాల ట్రిబ్యునల్'ను ఏర్పాటు చేసింది.

### ఒడిసా- ఆంధ్రప్రదేశ్ వివాదం :

ఒడిసాలోని 'కోరపుట్' జిల్లాకు చెందిన మూడు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే ఎన్నికలు కూడా నిర్వహించింది. దీనికి తోడుగా ఒడిసాలోని గంజామ్, గజపతి, రాయగడ జిల్లాల్లోని పలు గ్రామాలు తమవే అంటూ ఆంధ్ర వాదిస్తున్నది. 1960 నుంచి రెండు రాష్ట్రాల మధ్య 'కోటిలా గ్రామ పంచాయత్'కు చెందిన 21 గ్రామాలు వివాదంలో ఉన్నాయి. ఒడిసాలోని కోరపుట్, ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లాలోని సాలూర్ ప్రాంతా ప్రజలు రెండు రాష్ట్రాల పథకాలను అనుభవిస్తున్నారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం కూడా ఉన్నదని, 2006లో ఒడిసా కేంద్ర ప్రభుత్వానికి పిర్యాదు కూడా చేసింది.

### మహారాష్ట్ర – కర్నాటక వివాదం:

1956 నుంచి కర్నాటకలోని మరాటీ అధికంగా మాట్లాడే ప్రజలున్న 'బెల్గామ్' జిల్లా ప్రాంతమంతా తమదే అంటూ మహారాష్ట్ర వాదనకు దిగుతోంది. బ్రిటీష్ పాలనలో బాంబే ప్రెసిడెన్సీలో ఉన్న బెల్గామ్ ప్రాంతం 1956 రాష్ట్రాల పునర్విభజనలో కర్నాటకాకు కేటాయించబడిన విషయం మనకు తెలుసు.

### తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ నీటి యుద్ధాలు :

ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ఆంధ్ర, తెలంగాణల మధ్య జల వివాదాలు ముదిరి పాకాన పడుతున్నాయి. ఇటీవలి కాలంలో రెండు రాష్ట్రాల మంత్రులు శ్రీశైలం జలాలపై తీవ్ర ఆరోపణలు చేసుకోవడంతో పరిస్థితి చేయి దాటడం మె?దలైంది. కృష్ణ, గోదావరి నదులపై ఉన్న, నిర్మిస్తున్న ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వివాదాలకు కారణం అవుతున్నాయి. రెండు రాష్ట్రాల జల యుద్ధాన్ని నివారించడానికి కేంద్ర జల శక్తి మంత్రిత్వశాఖ నిర్ణయించి, కృష్ణ, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులను (కెఆర్‌యంబి, జిఆర్‌యంబి) వేరువేరుగా ఏర్పాటు చేసింది. నదీ జలాల వివాదాలను 14 అక్టోబర్-2021 నుంచి ఈ బోర్డుల పరిధిలోకి 36 కృష్ణా నదిపై ప్రాజెక్టులను, 71 గోదావరి నదుల ప్రాజెక్టులను తెస్తున్నామని, ఈ బోర్డులే ప్రాజెక్టుల నిర్వహణ, ఆపరేషన్, పాలన, రెగ్యులేషన్ పనులను చూసుకుంటాయని, దీని కోసం ఒక్కో రాష్ట్రం 200 కోట్లును బోర్డుల పేరున జమచేయాలని సూచించింది.

భారతదేశంతో ఇరుగుపొరుగు దేశాలు 15,107 కిమీ పొడవు సరిహద్దులను, 7,517 కిమీ తీర ప్రాంతాలను కలిగి ఉంది. ఇండియాకు బాహ్య ముఖ్య శత్రు దేశాలుగా చైనా, పాకిస్థాన్ నిత్యం కాలు దువ్వుతున్నారు. ఈ దేశాలతో పాటుగా మయన్మార్, నేపాల్, భూటాన్‌లు కూడా సరిహద్దు వివాదాలను అనునిత్యం రేపుతున్నాయి. సరిహద్దు దేశాలతో అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, వారి కదలికలను గమనిస్తూ, అవసరమయునపుడు వారికి సరైన బుద్ధి చెప్పడానికి భారత్ ఎన్నడు వెనకడుగు వేయలేదు. బాహ్య శత్రువులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న భారతంలో అంతర్ రాష్ట్ర వివాదాలు అంతర్గత అశాంతికి కారణం కావడం సోచనీయం. వివిధ రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలను కేంద్ర ప్రభుత్వ మధ్యవర్తిత్వంతో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని 'స్వాతంత్ర్య వజ్రోత్సవాల' వేళ ప్రతిన బూనుదాం. 'ఆజాద్ కా అమృత్ మహోత్సవ్' ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం.



– డా౹౹ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## స్వాతంత్ర్య వజ్రోత్సవ ఖ్యాతి దశదిశలా వ్యాపించేలా జాతీయభావాన్ని చాటాలి : మంత్రి పువ్వాడ అజయ్



ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్ట్ 8వ తేదీ నుండి 22 వరకు వైభవోపేతంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం నగరం జిల్లా పరిషత్ సెంటర్ నుండి 10వేల మందితో రెండు కిలోమీటర్ల పొడవైన జాతీయ జెండాతో వజ్రోత్సవ ర్యాలీని ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం, ఐటి హబ్ సెంటర్ మీదుగా సర్దార్ పటేల్ స్టేడియం వరకు సాగిన ర్యాలీల్లో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్ అండ్ గైడ్స్ కేడెట్స్, ఉద్యోగులు, అధికార యంత్రాంగం, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆశయాల అనుగుణంగా పోరాడిన ఆనాటి అమరవీరుల ఆత్మబలిదానాలను స్మరిస్తూ.. సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకొని సమైక్యతతో నవశకంవైపు భారతదేశాన్ని నడిపించాలన్నారు.

భావితరాల వారికి స్ఫూర్తి నిచ్చేలా ప్రతి రోజు వినూత్న కార్యక్రమాలతో కొనసాగుతున్న వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆగష్టు 15 జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువతలో జాతీయ భావాలు, భారత జాతీయ పతాక ప్రాధాన్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు తెలుసుకుంటారన్నారని అన్నారు.

జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, అధికార యంత్రాంగం సమిష్టి కృషితో ఇంటింటికీ త్రివర్ణ పతాకాలు, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ఊరూ వాడా ర్యాలీలతో హోరెత్తిస్తున్నారని అన్నారు.

### ఆగష్టు 16 న సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతం చేయాలి: సీపీ

పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ ఆగష్టు 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయ గీతాలాపన నేపథ్యంలో జిల్లా జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్లు, జంక్షన్లు, మైదానలలో జాతీయ గీతం నిర్దేశించిన సమయం ఉదయం 11:30 నిమిషాలకు సామూహిక జాతీయ గీతాలాపనకుఎక్కడి వారు అక్కడ బయటకు వచ్చి నిలబడి జాతీయ గీతాలాపన చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మేయర్ పునుకొల్లు నీరజ, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ లు స్నేహలత మొగిలి, మధు సుదన్, పరందమరెడ్డి, కార్పొరేటర్ లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## టీటీడీ పరిపాలన చాలా బాగుంది : కేంద్ర మాజీ మంత్రి సుబ్బిరామిరెడ్డి

తిరుపతి, ఆగష్టు 14: టీటీడీ పరిపాల ప్రస్తుతం చాలా బాగుంది అని కేంద్ర మాజీ మంత్రి టీ.సుబ్బిరామిరెడ్డి అన్నారు. టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి నేతృత్వంలో మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. అన్యాయానికి అవకాశం లేకుండా భక్తులకు సేవ చేస్తున్నారని అభినందించారు. ఎంత మంచి పాలన ఉన్నా దానిపై రాళ్లు వేయడం మామూలే అని, రెండుసార్లు టీటీడీ చైర్మన్ గా చేసిన వ్యక్తిగా టీటీడీ పాలనను ప్రశంసిస్తున్నా అని సుబ్బిరామిరెడ్డి చెప్పుకొచ్చారు.

## నిజర్ల మండలంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ఫ్రీడమ్ ర్యాలీ



ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల కేంద్రంలో పలు శాఖల అధికారులు మరియు విద్యార్థిని విద్యార్థుల అధ్యర్యంలో భారీ ర్యాలీని మండల పరిషత్ కార్యాలయం నుండి కొనిజర్ల బస్వాపురం రోడ్డు వరకు నిర్వహించారు. జై బోలో భారత్ మాతకి అంటూ నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో వైరా సిఐ తాటిపాముల సురేష్, కొణిజర్ల ఎస్ఐ యాయతి రాజు, తాసిల్దార్ సైదులు, ఎంపీడీవో రమాదేవి, ఎంఇఓ శ్యాంసన్, ఎంపీపీ గోసు మధు, స్థానిక సర్పంచ్ సూరంపెల్లి రామారావు, స్థానిక ఎంపీటీసీ స్వర్ణలత, నాయకులు కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, బురా ప్రసాద్, అంగన్వాడీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మలేషియా నిర్వహిస్తున్న ద్వైపాక్షిక విన్యాసాలలో పాల్గొంటున్న భారతీయ వైమానిక దళం

న్యూఢిల్లీ, ఆగష్టు 14: ఉదరశక్తి పేరిట జరుగుతున్న ద్వైపాక్షిక విన్యాసాల కోసం భారతీయ వైమానిక దళ బృందం ఒక శుక్రవారం మలేషియాకు బయలుదేరి వెళ్ళింది.

భారత వైమానిక దళం ఎస్‌యు-30 ఎంకెఐను, సి-17 విమానంతో ఆకాశ విన్యాసాలలో పాల్గొంటుండగా, ఆర్ఎంఎఎఫ్ ఎస్‌యు 30 ఎంకెఎం విమానాలను ఎగురవేయనుంది. భారతీయ వైమానిక దళం నేరుగా కౌంతన్‌లోని ఆర్ఎంఎఎఫ్ స్థావరాన్ని చేరుకునేందుకు తన వైమానిక స్థావరాలలో ఒకదాని నుంచి బయలుదేరి వెళ్ళింది. ఈ విన్యాసాలు భారతీయ వైమానిక దళ సభ్యులకు ఆర్ఎంఎఎఫ్‌లోని అత్యుత్తమ నిపుణులతో ఉత్తమ అభ్యాసాలను పంచుకునేందుకు, నేర్చుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. అదే సమయంలో పరస్పర పోరాట సామర్థ్యాలను చర్చించేందుకు తావు ఇవ్వనుంది.

నాలుగు రోజులు జరుగనున్న ఈ విన్యాసాలలో ఇరు వైమానిక దళాల మధ్య పలు వైమానిక పోరాట కవాతులు జరుగనున్నాయి.

ఉదరశక్తి దీర్ఘకాలిక స్నేహ బంధాన్ని బలపరచడమే కాక రెండు వైమానిక దళాల మధ్య రక్షణ సహకార మార్గాలను మెరుగుపరచడం ద్వారా ఈ ప్రాంతంలో భద్రతను పెంచనుంది.

## స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలు

### – బతుకమ్మలు, బోనాలు, డప్పు వాయిద్యాలతో ర్యాలీలో సందడి నెలకొంది



భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 14 (నేటినిజం ప్రతినిధి) :కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి ప్రకాశం స్టేడియం వరకు జాతీయ జెండాతో భారీ సంఖ్యలో ఎర్పాటు చేసిన ర్యాలీ ప్రదర్శనను ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ అధ్యక్షతన జరి గిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, ఎంపి వద్దిరాజు రవిచ ంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, ఎస్పీ వినీ త్, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు న్నారు.

## ఉత్తరప్రదేశ్‌లో దారుణం.. 14 ఏళ్ల దళిత బాలికపై అగ్రవర్ణ యువకుల గ్యాంగ్ రేప్

న్యూఢిల్లీ, ఆగష్టు 14: భారత దేశం స్వాతంత్ర్య వజ్రోత్సవాలు.. ఆజాదీకా అమృత్? మహోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఉత్తరప్రదేశ్?లో మాత్రం దారుణ ఘటనలు ఆగడం లేదు. యూపీ?లో తాజాగా మరో దారుణ ఘటన వెలుగుచూసింది. వారణాసిలో అమానవీయ ఘటన జరిగింది. గౌరీగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక విలేజ్‌లో 14 ఏళ్ల దళిత బాలికపై ముగ్గురు అగ్రవర్ణాలకి చెందిన వ్యక్తులు గ్యాంగ్ రేప్‌కి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా బయటికి వచ్చింది.

మొన్న రాత్రి బాలికను తోటలోకి లాక్కెళ్లి హిందూ ఫ్యామిలీస్?కి చెందిన ఈ ముగ్గురు యువకులు అత్యంత దారుణానికి పాల్పడ్డారని ఎస్పీ ఎలమరన్‌జీ తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా ప్రచారం కోసం గువాహతి పర్యటనలో డిఓఎన్ఇఆర్ అధికారుల పర్యటన.

న్యూఢిల్లీ, ఆగష్టు 14: హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని ప్రోత్సహించేందుకు, ఈశాన్య ప్రాంత ప్రాజెక్టుల స్థితిగతులను ఈశాన్య కౌన్సిల్, ఎన్ఇడిఎఫ్ఐ అధికారులను కలిసి సమీక్షించేందుకు ఎండిఓఎన్ఇఆర్ సంయుక్త కార్యదర్శి, గణాంక సలహాదారు శ్రీ ఎస్ సురేష్‌కుమార్ గువాహతి/ షిల్లాంగ్‌లలో రెండు రోజుల పర్యటనలో ఉన్నారు. తన పర్యటనలో భాగంగా, హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని ప్రోత్సహించేందుకు ఒక బైక్ ర్యాలీని ప్రారంభించారు.

గువాహతిలో ని ఎన్ఇడిఎఫ్ఐ కేంద్ర కార్యాలయంలో ఈశాన్య ప్రాజెక్టులను సమీక్షించేందుకు, ఎన్ఇడిఎఫ్ఐ సిఎండి ఢ కీలక అధికారులతో కలిసి శ్రీ సురేష్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎన్ఇడిఎఫ్ఐ హౌజ్‌లో ఎన్ఇడిఎఫ్ఐ క్రాఫ్ట్స్ కార్నివాల్ సహా పలు ప్రత్యేక కార్యక్రమాలను హరఘర్ తిరంగా ప్రచారాన్ని ప్రోత్సహించేందుకు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాలు 15 ఆగష్టు 2022 వరకు కొనసాగనున్నాయి. శ్రీ మూర్తితో కలిసి శ్రీ సురేష్ కార్నివాల్‌ను సందర్శించారు. చేతివృత్తి కళాకారులు ఢ వ్యాపారవేత్తల దేశీయంగా చేసిన ఉత్పత్తులను కార్నివాల్‌లో ప్రదర్శిస్తున్నారు. పౌరుల కోసం ఉచిత కోవిడ్-19 వాక్సినేషన్ శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

## పెద్దవంగర మండలంలో వజ్రోత్సవ ర్యాలీ



మహబూబాబాద్, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): ్ల పెద్దవంగర మండల కేంద్రంలో భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ఫ్రీడమ్ ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి పాల్గొని వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు తెలియచేయాలి. ప్రతి ఇంటి పై జండా ఎగర వేయించాలి. వజ్రోత్సవాలు మండలంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఎమ్మార్వో రమేష్ , స్పెషల్ ఆఫీసర్ కుర్షిత్ ,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి , ఎస్సై రియాజ్ పాషా, స్థానిక ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్ , ఏపీఎం నరేందర్ కుమార్ , మండల టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ముత్తినేని శ్రీనివాస్,లింగమూర్తి ,ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము , అనపురం రవి , అధికారులు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు,పార్టీ నాయకులు, మహిళాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ ను సన్మానం చేసిన బీజేపీ నేతలు..



మహబూబాబాద్, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): తొర్రూరు మండలం లోని వెలికట్టె గ్రామంలో ఇటీవల ఏపి ఈసెట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మరియు తెలంగాణ సెకెండ్ ర్యాంక్ సాదించిన నాయకుల గంగరాజు-శారద ల కుమారుడు నాయకుల ఉపేందర్ ను ఈరోజు బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, మరియు రాష్ట్ర వేజ్ బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి ఈ రోజు తొర్రూర్ మండలం లోని వెలికట్టె గ్రామంలో నాయకుల ఉపేందర్ ను వారి స్వగృహంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు.వారి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యుల కు మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మరియు రాష్ట్ర వేజ్ బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి గారలు సంయుక్తంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఉపేందర్ కష్టపడి చదువుకుని స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం అభినందనీయం అని తెలిపారు.ఉపేందర్ లాంటి మట్టిలో మాణిక్యాలు గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ఉన్నారని వారి వెన్నుతట్టి ప్రోత్సాహం అందిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని తెలిపారు. ప్రభుత్వం ఉపేందర్ లాంటి నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అన్ని విధాలా ప్రోత్సాహం, సహకారాలు అందజేసి ఆదుకోవాలని కోరారు.ఉపేందర్ కు ఉన్నత చదువులు విషయం లో సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఉపేందర్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు కష్ట పడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు పరుపాటి రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్, తొర్రూరు మున్సిపాలిటీ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్,రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కొమ్ము రాము తదితరులు పాల్గొన్నారు.

# స్టార్టప్ ఎకో సిస్టమ్ లోనూ, యూని కార్న్‌ల సంఖ్య పరంగానూ ప్రపంచవ్యాప్తంగా 3వ స్థానంలో ఉన్న భారత్: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 14: స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్ లోనూ, యునికార్న్ ల సంఖ్య పరంగానూ భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో ఉంది. తాజా డేటా ప్రకారం, ప్రస్తుతం 105 యునికార్న్ లు ఉన్నాయి, వీటిలో 44- 2021లోనూ, 19 - 2022 లోనూ మొదలయ్యాయి.

కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ఎర్త్ సైన్సెస్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా ), పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ విషయం తెలియచేశారు. డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో జరిగిన 'డి ఎస్ టి స్టార్టప్ ఉత్సవ్ ' లో ఆయన ప్రధానోపన్యాసం చేశారు.

2021-30 దశాబ్దం భారతీయ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ (ఎస్ టిఐ) లో పరివర్తనాత్మక మార్పులను తీసుకువస్తుందని భావిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో, భారతదేశం గత కొన్నేళ్లలో పరిశోధన , అభివృద్ధిపై స్థూల వ్యయాన్ని మూడు రెట్లు పెంచిందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. తాజా సమాచారం ప్రకారం, భారతదేశంలో 5 లక్షల మందికి పైగా పరిశోధన , అభివృద్ధి సిబ్బంది ఉన్నారని, గత ఎనిమిది సంవత్సరాలలో ఈ సంఖ్య 40-50% పెరిగిందని ఆయన చెప్పారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, బాహ్య సంబంధిత (ఎక్స్ట్రామురల్) ఆర్ అండ్ డి లో మహిళల భాగస్వామ్యం కూడా రెట్టింపు అయిందని, ఇప్పుడు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఎస్ అండ్ ఇ) లో యుఎస్ఎ, చైనా తరువాత ఇచ్చే పి హెచ్ డి ల సంఖ్య పరంగా భారతదేశం 3 వ ర్యాంకును ఆక్రమించిందని అన్నారు. ప్రపంచ దేశాలలో మారుతున్న పరిణామాలు, సాంకేతిక పరిజ్ఞానం అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పాలన విధానాల రూపకల్పనకు కేంద్ర బిందువుగా మారడంతో, నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ బెంచ్ మార్క్ అనుగుణంగా పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

2015లో ఎర్రకోట నుంచి స్టార్టప్ ఇండియాను ప్రధాని మోదీ ప్రారంభించిన విషయాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావిస్తూ, నేడు 75వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి భారత్ 75,000 స్టార్టప్ లకు కేంద్రం గా మారిందని చెప్పారు. సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ లపై మోదీ ప్రత్యేక దృష్టి దేశంలోని యువతలో సృజనాత్మకతకు, కొత్త ఆలోచనలతో సమస్యలను పరిష్కరించడానికి స్ఫూర్తిని రగిలించిందని మంత్రి అన్నారు. ఈ రోజు భారతదేశ స్టార్టప్ లు మెట్రోలు లేదా పెద్ద నగరాలకు మాత్రమే పరిమితం కాదని, స్టార్టప్ లలో 49 శాతం టైర్ -2 , టైర్ -3 నగరాలకు చెందినవని ఆయన అన్నారు. ఐటి, వ్యవసాయ రంగం, వైమానిక రంగం, విద్య , ఇంధనం, ఆరోగ్యం , అంతరిక్ష రంగాలలోస్టార్టప్ లు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు.

టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (టిబిఐ) ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ సహా వివిధ 'నిధి' భాగాల కింద ఆశాజనక స్టార్టప్ ల విశేషాలు తెలిపే కలిగి నాలుగు ప్రచురణలను, 51 కవాచ్ (సి ఎ డబ్ల్యు ఎ సి హెచ్ ) నిధులతో పని చేస్తున్న స్టార్ట్-అప్ ల కాఫీ టేబుల్ బుక్ ను డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా విడుదల చేశారు.

సైన్స్ అండ్ టెక్నాలజీపై బలమైన దృష్టి సారించడం వల్ల ప్రపంచంలో టెక్నాలజీ లావాదేవీలకు అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శాస్త్రీయ పరిశోధన రంగంలో భారత దేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని, అంతరిక్షాన్వేషణ రంగంలో తొలి ఐదు దేశాలలో ఒకటిగా నిలబడుతోందని, క్వాంటమ్ టెక్నాలజీలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో కూడా చురుగ్గా పాలుపంచుకుంటోందని ఆయన అన్నారు.

సెంటర్ ఫర్ ఆగ్మెంటింగ్ వార్ విత్ కోవిడ్-19 (సి ఎ డబ్ల్యు ఎ సి హెచ్) కార్యక్రమాన్ని డి ఎస్ టి కోవిడ్ మహమ్మారి మొదలైన రికార్డు సమయంలోనే రూపొందించిందని, ఇది కోవిడ్ ఉత్పత్తులు, పరిష్కారాలపై పనిచేసే స్టార్టప్లకు మద్దతు ఇచ్చిన మరే ఇతర భారత ప్రభుత్వ శాఖ చేపట్టని మొదటి కార్యక్రమం అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

మొత్తం మీద, సృజనాత్మకత , వ్యవస్థాపకతపై డి ఎస్ టి కార్యక్రమం ప్రభావం , ఫలితం గణనీయంగా ఉందని ఆయన అన్నారు: 160 ఇంక్యుబేటర్లను ప్రోత్సహించడం, 1627 మంది మహిళల నేతృత్వంలోని స్టార్టప్ లతో సహా 12,000 స్టార్టప్ లను పెంపొందించడం, 1,31, 648 ఉద్యోగాలను సృష్టించడం జరిగిందని వివరించారు.

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జిఐఐ) గ్లోబల్ ర్యాంకింగ్ లో భారతదేశం 2015 లో 81 వ స్థానంలో ఉండగా 2021 నాటికి ప్రపంచంలోని 130 ఆర్థిక వ్యవస్థలలో 46 వ స్థానానికి పెరిగిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేశారు. జిఐఐ పరంగా 34 దిగువ మధ్య-ఆదాయ ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం 2 వ స్థానంలోనూ, 10 మధ్య , దక్షిణ ఆసియా ఆర్థిక వ్యవస్థలలో ఒకటవ స్థానంలోనూ ఉంది. జిఐఐ ర్యాంకింగ్ లో స్థిరమైన మెరుగుదలకు అపారమైన నాలెడ్జ్ క్యాపిటల్, శక్తివంతమైన స్టార్టప్ ఎకోసిస్టమ్, ఇంకా ప్రభుత్వ - ప్రైవేట్ పరిశోధనా సంస్థలు చేసిన కొంత అద్భుతమైన కృషి కారణం అని మంత్రి తెలిపారు.

డిఎస్ టి కార్యదర్శి డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, భారతదేశం ఇటీవలి 7-8 సంవత్సరాలలో ఎస్ టి ఐ రంగాలలో కొంత అపూర్వమైన పురోగతిని సాధించింది అనేక ప్రచురణల పరంగా దేశం మొత్తం పనితీరులో గణనీయమైన పెరుగుదల ఉంది (నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డేటాబేస్ ఆధారంగా 2013లో 6వ స్థానం నుండి ప్రపంచవ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది), గత 7 సంవత్సరాలలో పేటెంట్లు (రెసిడెంట్ పేటెంట్ ఫైలింగ్ పరంగా ప్రపంచవ్యాప్తంగా 9వ స్థానంలో ఉంది) పరిశోధన ప్రచురణల నాణ్యత (2013లో 13వ స్థానం నుండి ప్రపంచవ్యాప్తంగా 9వ స్థానంలో) ఉంది. డిఎస్ టి ప్రారంభించిన నిధి కార్యక్రమం స్టార్టప్ లకు చాలా అవసరమైన మద్దతును వేగంగా ప్రాసెస్ చేసిందని, బిజినెస్ ఇంక్యుబేటర్లు , ఇతర బిజినెస్ సపోర్ట్ ప్రొవైడర్ ల క్రియాశీల మద్దతును ఉత్ప్రేరకం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా నిధి మద్దతు కలిగిన వివిధ రంగాల 75 ప్రభావవంతమైన ఇంక్యుబేటెడ్ స్టార్టప్ (50 భౌతికంగా) , 25 డిజిటల్ మోడ్) స్టాల్స్ ను ఈ సందర్భంగా డి ఎస్ టి స్టార్టప్ ఎక్స్ పో లో ప్రదర్శించారు.

ఎన్ ఎమ్-ఐసిపిఎస్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ల నుండి 5 స్టార్టప్ లు కూడా 50 స్టార్టప్ స్టాల్స్ లో ఉన్నాయి.

స్టార్టప్ లు, ఇంక్యుబేటర్లు, ఇంక్యుబేటర్ అసోసియేషన్ ఐఎస్ బిఎ- దేశవ్యాప్తంగా ఉన్న ఆర్గనైజర్ లు, టీమ్ డి ఎస్ టి, ఇన్నోవేషన్ ఛాంపియన్ లను డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు. మన గొప్ప దేశం ప్రగతిదాయక గాథను ఉత్ప్రేరకం చేయడానికి, డి ఎస్ టి స్టార్టప్ ఉత్సవ్ గొప్ప విజయం సాధించడానికి వారు చేస్తున్న ప్రయత్నాలు ఫలవంతం కావాలని కేంద్ర మంత్రి ఆకాంక్షించారు.

## జనగామ జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ.. 175 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రదర్శన



జనగామ, ఆగష్టు 14: జాతీయ పతాకాలను చేతపుచ్చుకొని జై జవాన్, జై కిసాన్ నినాదాలు చేస్తూ జనగామ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా శనివారం 2వేల మంది విద్యార్థులతో 175 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుండి ఏకశిలా డిగ్రీ కళాశాల వరకు ర్యాలీని చేపట్టారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్.. కుడి, ఎడమ కేంద్రాల్లో భారీగా విద్యుత్ ఉత్పత్తి

కర్నూల్, ఆగష్టు 14: శ్రీశైలం ఆనకట్ట పరిధిలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ఇందులో ఏపీ కుడి విద్యుత్ కేంద్రం పరిధిలో 30614, తెలంగాణ పరిధిలోని ఎడమ విద్యుత్ కేంద్ర పరిధిలో 31,784 క్యూసెక్కుల నీటిని వినియోగించి విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. ఇందులో ఏపీ పరిధిలో 13. 857 మెగా యూనిట్లు, తెలంగాణ పరిధిలో 16.740 మెగా యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఇక శ్రీశైల జలాశయానికి కృష్ణ, తుంగభద్రల నుంచి వరద ప్రవాహం కొనసాగుతుంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయ పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు, ప్రస్తుతం 884.50 అడుగులుగా ఉంది. ఇక జలాశయానికిఇన్ ఫ్లో 3,51,189 క్యూ సెక్కులుగా ఉంది. ఇందులో జూరాల నుంచి 2.46 లక్షల క్యూసెక్కుల ప్రవాహం చేరుతుంది. ఇక సుంకేసుల బ్యారేజీ నుంచి 1.11 లక్షల చొప్పున మొత్తం 3,51,189 క్యూ సెక్కుల నీరు శ్రీశైల డ్యాంకు డ్యాంకు చేరుతుంది. ఇక జలాశయం నుంచి 4,31,0 890 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదవుతుంది. ఇందులో జలాశయానికి చెందిన 10 స్పిల్ వే గేట్లను 15 అడుగుల మేర ఎత్తి 3,77,160 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇక ఏపీ పోతిరెడ్డిపాడు నుంచి 14000, హంద్రీనీవాకు 1688 చొప్పున మొత్తం 4.31 లక్షల క్యూసెక్కుల నీరు దిగువ సాగర్ కు వెళ్తుంది.

## స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రపంచానికి చాటాలి : ఎమ్మెల్యే రాజయ్య



హైదరాబాద్, ఆగష్టు 14: భారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే లక్ష్యంతోనే స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా చేపట్టిన ఫ్రీడం ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ విగ్రహం నుంచి రైల్వే గేటు వరకు ఆ ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమని తెలిపారు.

జాతీయ ఉద్యమమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని, ఆ ఉద్యమ స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ ఆనాడు ఉద్యమ రథసారథిగా తెలంగాణను సాధించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేటి యువత నాటి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి, నేటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కూడా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజా స్వామ్యంలో హింసకు తావులేదని శాంతియుత మార్గంలోనే దేనినైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ డీ.రఘుచందర్, ఎంపీపీ కందుల రేఖ, జడ్పీటీసీ రవి, సీఐ ఏడవల్లి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ పూల్ సింగ్ చౌహన్, ఎస్ఐ శ్రవణ్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, వైద్యాధికారిణి శ్రీవాణి, మార్కెట్ డైరెక్టర్ లు రంగు హరీష్, రాజ్ కుమార్, సరిత, ఆర్ ఐ అర్జున్, ఎంఆర్సి సిబ్బంది గిరి, యూత్ నాయకులు రంగు రమేష్, ప్రసాద్ బాబు, మల్లేష్, అశోక్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**మెదక్ కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**
**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్వాతంత్ర్య దినోత్సవ వివరాలు తెలిపిన మెదక్ జిల్లా కలెక్టర్ హరీశ్**

మెదక్, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): వ్యాప్తంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరీశ్ తెలిపారు. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ సంబరాలను మెదక్‌లోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవమైన సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర మత్స్యశాఖ, పశుసంవర్థక, సినిమాటోగ్రఫీ, డెయిరీ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. అనంతరం 10.40 గంటల నుంచి 10.50 గంటల వరకు వందన స్వీకరణ, 10.50 గంటల నుంచి 11.15 గంటల వరకు మంత్రి శ్రీనివాస్‌యాదవ్ సందేశం, ఉదయం 11.15 నుంచి 11.30 గంటల వరకు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానోత్సవం ఉంటుందన్నారు.

అలాగే 11.30 నుంచి 11.50 గంటల వరకు స్థానిక విద్యా సంస్థల బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు, 11.50 నుంచి మధ్యాహ్నం 12.20 గంటల వరకు బాలబాలికలకు మెమొంటోల ప్రధానం, మరియు ప్రశంసాపత్రాలను అందచేయడం జరుగుతుందని కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లో ఆయా శాఖల ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ హరీశ్ సూచించారు.

## జాతీయ జెండా జాతి ఐక్యతకు చిహ్నం : ఏపీ గవర్నర్



అమరావతి, ఆగష్టు 14: జాతీయ జెండా జాతి ఐక్యతకు చిహ్నమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ అన్నారు.

విజయవాడ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం ఆధ్వర్యంలో ఇవాళ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల భవనంపై సర్వోదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమర్చిన 30 అడుగుల మహాత్మాగాంధీ కుడ్య చిత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం త్యాగఫలితమే గాంధీజీని మహాత్ముడిగా కొలుస్తున్నామని అన్నారు. ప్రపంచవ్యాప్తగా పోరాటాలు, ఉద్యమాలకు మహాత్ముడు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేళ ప్రతి ఇంటిపై జెండాను ఎగరవేసి ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చారు. జాతీయ జెండా రూపశిల్పిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధురాలిని గవర్నర్ సన్మానించారు.

## వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీ.



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ లోని తె ట్టె కొం ట నుండి అగ్రహారం హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు బుర్ర వజ్రమ్మ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి బిలూన్స్ ఎగురవేశారు .

అనంతరం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తూ భారత్ మాతాకీ జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో వాడవాడల ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ బుర్ర వజ్రమ్మ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారత స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆదర్శవంతమైనటువంటి కార్యక్రమాల్లో యువత ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం బైకు ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు యువతకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదర్ , వార్డు సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయజెండాని ఎగరవేసిన - అమిత్ షా దంపతులు



న్యూఢిల్లీ, ఆగష్టు 14: కేంద్ర హోం మంత్రి అమిత్ షా హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తమ నివాసంపై తన భార్యతో కలిసి జాతీయజెండాని ఎగరవేసి ఆ ఫొటోని ట్వీట్ చేశారు. మూడు రంగుల జెండా మన గౌరవం. ప్రతి భారతీయుడిని ఇది ఒక్కటి చేస్తుంది. స్ఫూర్తిని నింపుతుంది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఢిల్లీలోని మా ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేశాం. మాతృభూమి కోసం త్యాగాలు చేసినవారికి ఘనంగా నివాళులు అర్పించాం అని అమిత్ షా ట్విట్టర్ లో పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా బెంగళూరులోని తన నివాసంపై కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఇంకా కేంద్ర మంత్రులు జైశంకర్, నితిన్ గడ్కరీ, హర్ దీప్ సింగ్ పూరి తదితరులు కూడా తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. హర్ ఘర్ తిరంగా ఉత్సవంలో భాగంగా ఆగష్టు 13 నుంచి 15 వరకు ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగరేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం



తిరుపతి, ఆగష్టు 14: 76వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఈ నెల 15వ తేదీ జరుగుచున్న సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జేసి బాలాజీ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మాక్ డ్రిల్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శకటాలు, వివిధ శాఖల స్టాళ్ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి ఉట్టి పడేలా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ వారిని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, ఆర్ డిఓ, కనక నరస రెడ్డి, తుడా సెక్రటరీ లక్ష్మి, డిఆర్డిఏ పిడి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి హరీశ్ రావు-వృద్ధి రేటులో దేశంలోనే నంబర్ వన్ గా తెలంగాణ



హైదరాబాద్, ఆగష్టు 14:ఏడేళ్లలో తెలంగాణలో మూడింతల వృద్ధి రేటు వచ్చిందన్నారు మంత్రి హరీశ్ రావు. సంగారెడ్డిలో స్వతంత్రభారత వజ్రోత్సవ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా..రంగుల బెలూన్లు ఎగురవేశారు. సీఎం కేసీఆర్ వల్లే తెలంగాణలో ఇంత అభివృద్ధి జరుగుతోందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. 11.5 వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తలసరి ఆదాయం రూ. 1 లక్ష 24 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 2 లక్షల 78 వేలతో అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. నాడు రాష్ట్ర బడ్జెట్ రూ. 62 వేల కోట్లు కాగా, ప్రస్తుతం రూ. 1 లక్షల 84 వేల కోట్ల బడ్జెట్ ఉందన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలో 750 మీటర్ల భారీ జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, కలెక్టర్ శరత్, జడ్పీ చైర్మన్ మంజు శ్రీ రెడ్డి, ఎమ్మెల్యే మానిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో పాటు విద్యార్థులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే చెప్పండి పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే భూమన

తిరుపతి, ఆగష్టు 14: సమస్యలు ఉంటే చెప్పండి పరిష్కరిస్తామని శనివారం బేరి వీధి కణాల వీధి.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా స్థానికంగా ఏ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని గడపగడపకు కార్యక్రమంలో తిరుగుతున్నప్పుడు ప్రజలు చెప్తుంటే విని సంతోషంగా ఉందన్నారు. గత 14 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు చేయలేని అభివృద్ధిని మూడు సంవత్సరాల్లో చేసి చూపించిన జగనన్న జన నీరాజనాలు అందుకుంటున్నారని. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ, రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదం రాధాకృష్ణారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వజ్రోత్సవాల సందర్భంగా సోషల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ఫ్రీడం 2 కె రన్



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా శనివారం వేములవాడ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ ఉమెన్స్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం 2కే రన్ కు ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి ప్రతీక్ హాజరై జెండా ఊపి ప్రారంభించారు సివిల్ జడ్జి ప్రతీక్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం వల్లే మనకు స్వతంత్రం వచ్చిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ కోర్టు ఏజీపీ గుడిసె సదానందం ,ప్రిన్సిపల్ ఏం కల్యాణి , న్యాయవాదులు పిట్టల భూమేష్ ,సయ్యద్ తాహెర్ పాషా ,బొడ్డు ప్రశాంత్ రేగుల రాజ కుమార్ ,సాగరం శ్రీధర్ , అధ్యాపక బృందం విద్యార్థినిలు, పాల్గొన్నారు

## చండీగఢ్ యూనివర్సిటీ స్టూడెంట్స్ ప్రయత్నం అద్భుతం.. అతిపెద్ద జెండా ప్రదర్శన!

న్యూఢిల్లీ, ఆగష్టు 14: ఆగస్టు 15న భారతదేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని యావత్? దేశ ప్రజలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో తమదైన రీతిలో వేడుకలు జరుపుకుంటున్నారు. కొంతమంది ఇళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తుంటే, మరికొందరు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. కాగా, చండీగఢ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఔఐఆ ఫౌండేషన్‌కి చెందిన వలంటీర్లు కలిసి మానవ నిర్మితంగా జెండా రూపంలో నిలబడి అతిపెద్ద ఫ్లాగ్?ని ఆవిష్కరించారు. దీంతో ఇది రికార్డును సాధించింది.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద ప్రధాని పిలుపుతో చాలామంది డిఫరెంట్ యాక్టివిటీస్ చేస్తున్నారు. హర్ ఘర్ తిరంగ ప్రచారాన్ని పురస్కరించుకుని చండీగఢ్ యూనివర్సిటీ విద్యార్థులు ఎన్ఐడి ఫౌండేషన్‌తో కలిసి రెపరెపలాడే జెండా మాదిరిగా మారి ప్రపంచ రికార్డు సృష్టించారు. చండీగఢ్ సెక్టార్ 16లోని క్రికెట్ స్టేడియంలో ఈ ఘనత సాధించారు. కాగా, ఈ ఫొటోలను కేంద్ర విదేశాంగ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి తన ట్విట్టర్?లో షేర్? చేశారు. "భారతదేశానికి గర్వకారణం. చండీగఢ్‌లోని క్రికెట్ స్టేడియంలో గౌరవ గవర్నర్ ష్ బన్వరీలాల్ పురోహిత్ జీ సమక్షంలో జెండా ఊపడం ద్వారా భారతదేశం గిన్నిస్ ప్రపంచ రికార్డును సృష్టించినందుకు సంతోషిస్తున్నాము" అని లేఖి ఆ పోస్టులో పేర్కొన్నారు.

## చెన్నూరులో జాతీయ లోక్ అదాలత్..



ఆదిలాబాద్, ఆగష్టు 14: మంచిర్యాల జిల్లా చెన్నూరులో జాతీయ లోక్ అదాలత్ చెన్నూరు కోర్టు ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం న్యాయమూర్తి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు కక్షిదారుల కేసులను కొన్ని పరిష్కరించడం జరిగిందన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్, ఆస్తి తగాదాలు, పలు క్రిమినల్ కేసులకు పరిష్కారం చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రాంబాబు, న్యాయవాదులు మల్లేశం గౌడ్, రమేష్ చందు, అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ గా బిజెపి తెలంగాణ అధ్యక్షుడు-పొలం దున్నిన బండి సంజయ్

హైదరాబాద్, ఆగష్టు 14:బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ట్రాక్టర్ డ్రైవర్ గా మారారు. ప్రజా సంగ్రామ యాత్ర మూడో దశలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్నారు? తను వెళ్లే దారిలో ఓ పొలం వద్ద ట్రాక్టర్‌తో కనిపించిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ ఎక్కి డ్రైవర్ సీట్లో కూర్చున్న సంజయ్? ట్రాక్టర్‌ను నడుపుతూ ముందుకు సాగారు. తనకు ఓ వైపున రైతును కూర్చోబెట్టుకుని ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నిన సంజయ్? ఇరగమరగ సాలిరవాలు దున్నాలె.. రైతన్న ఇంట సౌభాగ్యం నిండాలె.. అంటూ వ్యాఖ్యానించారు. ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న ఫొటోలను ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## 21 నుంచి కాణిపాకంలో స్వయంభు వినాయక పునర్దర్శనం

అమరావతి, ఆగష్టు 14: చిత్తూరు జిల్లాలోని కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి పునర్దర్శనానికి ఆలయ అధికారులు తేదీని ఖరారు చేశారు. ఈ నెల 21 నుంచి స్వామివారిని దర్శించుకోవచ్చని వెల్లడించారు. ఎన్నారై దాత ఇచ్చిన రూ. 10 కోట్ల ఆర్థిక సహాయంతో గత ఏడాదికాలంగా ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బంగారు ధ్వజస్తంభం, ఆలయ నిర్మాణం దాదాపు పూర్తి కావస్తుండడంతో ఈనెల 15 నుంచి చతుర్వేదహవన సహిత మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారుఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం చేపట్టనున్నారు. 15 నుంచి 21వ తేదీ వరకు వేద స్వస్తి, గణపతి పూజ, స్వస్తి వచనం, రక్షాబంధనము, వాస్తు శాంతి, అంకురార్పణ, అఖండ దీపారాధన కార్యక్రమాలను వారం రోజుల పాటు నిర్వహిస్తారు. 21న మృగశిర నక్షత్రం యుక్త శుభ కన్యా లగ్నం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు విమాన గోపురం, ధ్వజస్తంభమునకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# మునుగోడులో ముమ్మాటికి టీఆర్ఎస్‌దే గెలుపు : మంత్రి జగదీష్ రెడ్డి

నల్లగొండ , ఆగష్టు 14: మునుగోడులో టీఆర్ఎస్ పార్టీనే ఘన విజయం సాధిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు.

అలాగే మర్రిగూడ బైపాస్ జంక్షన్, క్లాక్ టవర్ సెంటర్‌ను కూడా ప్రారంభించారు. 100 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మునుగోడు అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని అక్కడి ప్రజలు బలంగా విశ్వసిస్తునారు.

బీజేపీకి అక్కడ మూడో స్థానమే దక్కుతుందన్నారు. బీజేపీపై పోరాటంలో కేసీఆర్ ది రాజీలేని పోరాటం అన్నారు.

బీజేపీ దుర్మార్గాలను, మోదీ అసమర్థ పాలనను ఎండగట్టడంలో సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలని వామపక్షాలు కోరుతున్నాయి.

బీజేపీపై పోరాటంలో టీఆర్ఎస్‌తో వామపక్షాలు కలిసి రావాలన్నారు. మునుగోడులో బీజేపీని ఓడించడమే లక్ష్యమని సీపీఎం, సీపీఐలు ప్రకటించడం ఆహ్వానించ తగ్గ పరిణామం అన్నారు. వామపక్షాలు కలిసి వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

### బండి సంజయ్ పై మంత్రి ఫైర్..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి ఫైర్ అయ్యారు. ఈడీలకు, బోడీలకు భయపడేది లేదు. కేసీఆర్‌ను లొంగ తీసుకోవడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు. గల్లీ లీడర్‌ను తీసుకొచ్చి అధ్యక్షుడిని చేస్తే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు. విధి రౌడీలా బండి ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

### కోమటిరెడ్డి బ్రదర్స్ కి ఇవే చివరి ఎన్నికలు..

మోదీ ఇచ్చిన రూ.22 వేల కోట్ల కాంట్రాక్ట్ తో రాజగోపాల్ రెడ్డి అహంకారంగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌ను వాడుకొని ఎదిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన స్వార్థం కోసం పార్టీని, తనను ఎన్నుకున్న ప్రజల్ని మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బండి కింద కుక్కల్లా కాంగ్రెస్‌లో ఎదిగి న కోమటిరెడ్డి బ్రదర్స్.. చివరికి ద్రోహులుగా మారారని ఘాటుగా విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఈ ఎన్నికలే చివరి ఎన్నికలు కానున్నాయని జోస్యం చెప్పారు.

# సత్తుపల్లిలో స్వతంత్ర వజ్రోత్సవాలు



ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): జై జవాన్.. జై కిసాన్ భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో సత్తుపల్లి పట్టణం మారుమోగిపోయింది. జాతీయ పతాకాన్ని పట్టుకొని 75 బుల్లెట్ మోటర్ సైకిళ్ళు, కిలోమీటర్ పొడవున జాతీయ జెండా, వేలాదిమంది విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థలు, కోలాటాలు, కొమ్ము డాన్సులు విద్యార్థులచే జాతీయ నాయకుల వేషధారణల నడుమ శనివారం సత్తుపల్లి పట్టణంలో స్వతంత్ర వజ్రోత్సవాల భారీ ర్యాలీ కొనసాగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నుంచి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ప్రారంభం కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు 15 రోజులపాటు జరిగే వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగుతుందన్నారు. సత్తుపల్లి పురపాలక సంఘం, పట్టణ ప్రజల విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సహకారంతో వజ్రోత్సవ వేడుకల ర్యాలీ నిర్వహించామన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ సెంటర్ సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ మీదుగా కాకర్లపల్లి రింగ్ సెంటర్ వరకు అక్కడ నుంచి తిరిగి ర్యాలీతో సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ వద్ద వరకు ర్యాలీ కొనసాగింది. సత్తుపల్లి పట్టణ ప్రజలు జాతీయ భావంతో ప్రధాని రహదారి మీదకు చేరుకొని ఇరువైపులా జాతీయ జెండాలు పట్టుకుని దేశ భక్తిని చాటారు. ర్యాలీలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ సరఫరా చేయగా పలుచోట్ల స్వచ్ఛందంగా విద్యార్థులకు వాటర్ ప్యాకెట్లను అందించారు.

# స్టూడెంట్స్‌కు సరిపడా ఉపాధ్యాయులు లేరు..
## ఏపీ విద్యాశాఖలో వింత పోకడలు

అమరావతి, ఆగష్టు 14: రాష్ట్రంలో పాఠశాల విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న పురపాలక పాఠశాలల స్థితిగతులను పట్టించుకునే నాథుడే లేరు. ఫలితాలతోపాటు అడ్మిషన్లకూ కార్పొరేట్, ప్రైవేటుకు దీటుగా మున్సిపల్ పాఠశాలలు పని చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 335 పురపాలక పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తి చూస్తే.. ఒక్కో అధ్యాపకుడు ఒకే సమయంలో రెండు తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఉదాహరణకు విజయవాడలోని ఏకేటీపీ మున్సిపల్ స్కూల్‌లో 1800 మంది వరకు విద్యార్థులు ఉండగా.. వారందరికీ కలిపి 16 నుంచి 18 తరగతి గదులే అందుబాటులో ఉన్నాయి. అలాగే మంగళగిరిలోని పాఠశాలలో 1150 మంది స్టూడెంట్లు ఉంటే 11 మందే టీచర్లున్నారు. చాలా చోట్ల ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1: 100కుపైగా ఉండటంతో తీవ్ర ఒత్తిడి పడుతోంది.

విద్యా వలంటీర్ల నియామకాలేవి...

మున్సిపల్ స్కూల్స్‌లో దాదాపు ఇరవై సంవత్సరాలుగా ఉపాధ్యాయుల భర్తీ పూర్తిస్థాయిలో జరిగిన దాఖలాలు లేవు. ఒకవైపు బోధన బాగుండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను మున్సిపల్ స్కూల్స్‌లో చేర్చేందుకు క్యూలు కడుతున్నారు. దీంతో గతేడాది కన్నా ఒక్కో పాఠశాలలో కనీసం వంద వరకు అదనపు అడ్మిషన్లు జరిగాయి. కానీ అదే సమయంలో బోధనా సిబ్బంది లేక, విద్యార్థులకు తరగతులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతేడాది టీచర్ల భర్తీ చేయకున్నా.. విద్యా వలంటీర్లను నియమిస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. అయితే ఉత్తర్వులు ఇచ్చిన కొద్ది రోజుల్లోనే వాటిని వెనక్కు తీసుకున్నారు. దీంతో విద్యా వలంటీర్ల నియామకం కూడా జరగలేదు. శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించకున్నా.. కనీసం తక్కువ వేతనాలకు వలంటీర్లను అయినా తీసుకుంటే బోధనకు ఇబ్బంది లేకుండా చూడవచ్చని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రామకృష్ణ చెబుతున్నారు.

2400పైగా ఖాళీలు..

రాష్ట్రవ్యాప్తంగా పురపాలక పాఠశాలల్లో 2400 కుపైగా స్కూల్ అసిస్టెంట్ పోస్టుల ఖాళీగా ఉన్నాయి. ఏళ్ల తరబడి వీటి భర్తీ జరరగకపోవడంతో పదవీ విరమణ చేసే వారితో ఈ సంఖ్య మరింత పెరుగుతోంది. మరోవైపు పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో, ఉన్న సిబ్బందే బోధనావసరాలు తీర్చడంలో సతమతమవుతున్నారు. ప్రతి పాఠశాలలో 400 నుంచి ఐదొందల మంది కనీసం, అత్యధికంగా 1400 నుంచి 1500 మంది వరకు విద్యార్థులు ఉన్న పరిస్థితి ఉంది. అయితే మొత్తంగా ఉన్న టీచర్ల సంఖ్య మాత్రం 14 వేల మందే ఏళ్లుగా కొనసాగుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో 50 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ అయినా టీచింగ్ సిబ్బంది, తరగతి గదులు, మౌలిక వసతులు పెరగడం లేదు. కర్నూలులో ఒక హైస్కూల్‌లో అయితే పూర్తి స్థాయిలో డెప్యుటేషన్ మీదే నడుస్తున్న పరిస్థితి ఉంది.

పర్యవేక్షణ ప్రశ్నే లేదు..

పాఠశాల విద్యాశాఖలో మండల విద్యాశాఖాధికారులు, డీవైఈవోలు ఉండగా.. మున్సిపల్‌లో బోధనా సిబ్బందే సూపర్‌వైజర్లుగా కొనసాగేవారు. ఇటీవల మున్సిపల్ స్కూళ్ల పాలనను విద్యాశాఖ పరిధిలోకి తీసుకురావడంతో సూపర్‌వైజర్లు తిరిగి బోధనా విధుల్లో చేరారు. ఇదిలా ఉంటే ఎంఈవోల సంఖ్య కూడా తక్కువ ఉండటంతో ఒక్కొక్కరు రెండు మండలాల బాధ్యతలు చూడాల్సి వస్తోంది. అంటే దాదాపు అన్ని యాజమాన్యాల పాఠశాలలు కలిపి 200కుపైగా వారి పరిధిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ స్కూళ్ల ఆలనా పాలనా, పర్యవేక్షణ జరిపే వారే లేకుండా పోయారు. ఇంగ్లిష్ మీడియం బోధనలో కాని, పోటీ పరీక్షల్లో కానీ, ఏటా ఫలితాల్లో కానీ మెరుగైన పనితీరు కనబరుస్తున్న మున్సిపల్ పాఠశాలల్లో విద్యా వలంటీర్లు, పర్యవేక్షణాధికారులను నియమించాలని ఎంటీఎఫ్ అధ్యక్షుడు రామకృష్ణ కోరారు.

# ఆటో డ్రైవర్లు నీతి నిజాయితీలకు చిరునామాగా నిలవాలి : సీపీ సత్యనారాయణ



కరీంనగర్ , ఆగష్టు 14: ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తనతో మెదులుతూ నీతి నిజాయితీలకు చిరునామాగా నిలువాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీ.సత్యనారాయణ అన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు కులమతాలు వేరైనా మనమంతా భారతీయులమే అనే భావంతో మెదులుతూ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

ఆజాదీ కా- అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం కరీంనగర్ లో ఆటో డ్రైవర్లు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీని నిర్వహించారు. కమిషనరేట్ కేంద్రం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని పోలీస్ కమిషనర్ వీ.సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర వజ్రోత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని చెప్పారు. జాతీయ జెండాతో నిర్వహించే కార్యక్రమాల్లో నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు పోలీస్ శాఖ తరపున సహకారం అందజేస్తున్నామని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లందరూ యూనిఫారంలను ధరించి రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. కమిషనరేట్ కేంద్రం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్టాండ్ వన్ టౌన్ కమాన్ ల మీదుగా తిరిగి ప్రతిమ మల్టీప్లెక్స్ -గీతా భవన్ - ఐబీ గెస్ట్ హౌస్- కోర్టు చౌరస్తా ల మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్ స్పెక్టర్ తిరుమల్, నాగార్జున రావు, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో "లోటస్" ఎలక్షన్ అవగాహన కార్యక్రమం



ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం : శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులలో అవగాహన కొరకు ఎలక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో చురుకుగా ఉత్సాహంగా వారి ఓటు హక్కుని వినియోగించుకొని వారికి ఇచ్చిన పదవులు హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా మంత్రి, సీ.సీ.ఏ మొదలగు పధవులను చేపట్టారు. భవిష్యత్తు తరంలో వారు వాయోజనులుగా, భావి పౌరులుగా నూతన సమాజాన్ని నిర్మించటం కొరకు తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రమాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజిఎం చేతన్, ప్రిన్సిపల్ శ్రీదేవి, డీన్ ఎన్. సిహెచ్. ప్రవీణ్, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## GVBL అవిఘ్న బిజినెస్ చాప్టర్‌ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, ఆగష్టు 14:హైదరాబాద్ లోని తాజ్ దక్కన్ హోటల్ లో Global Vyasya Business Legends(GVBL) అవిఘ్న బిజినెస్ చాప్టర్(Avigna Business Chapter)ని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అథితిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయిన తరువాత పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో పరిశ్రమల రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాడు. అన్ని రంగాలలో ఉన్న పరిశ్రమలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. తెలంగాణలో నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి టీఎస్ ఐ పాస (TS i pass) ద్వారా 15 రోజులలో అనుమతి ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. అంతకు ముందున్న ప్రభుత్వాలు పరిశ్రమల రంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో చీల అరుణ్ గుప్త, సతీష్ కూన, శ్యామ్ మడుగుల, ఎస్. సందీప్, రాజశేఖర మంచి, కాచం రాము, శ్రీకాంత్ కనుకం, నగేష్ కుమార్, కృష్ణ కుమార్, సంతోష్, రాధ కిరణ్, నాగరాజు కాచం, అరుణ్ తేజ పాల్గొన్నారు.

## పక్షి ప్రేమికులకు ఆలవాలంగా.. కొండకర్ల ఆవను పర్యాటక కేంద్రగా అభివృద్ధి

అమరావతి, ఆగష్టు 14: అనకాపల్లి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కొండకర్ల ఆవ మంచినీటి చిత్తడి నేలను మొదటి కన్జర్వేషన్ రిజర్వ్ మరియు ప్రముఖ పర్యాటక కేంద్రంగా పునరాభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది జరిగితే, రాష్ట్రంలోని రెండవ అతిపెద్ద చిత్తడి నేల పక్షులు, పక్షి ప్రేమికులు మరియు శీతాకాలంలో సూర్యోదయం మరియు సూర్యాస్తమయ అందాలను ఆస్వాదించడానికి ఇష్టపడే పర్యాటకులకు ఇది స్వర్గధామం కానున్నది. ఈమేరకు విశాఖపట్నం అటవీ అధికారి అనంత్ శంకర్ కొండకర్ల ఆవను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయి. త్వరలోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కలిసి దీని ప్రయోజనాలను వివరించనున్నారు. తదనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు అభివృద్ధికి పచ్చజెండా ఊపనున్నారు. ఈఅందమైన ప్రదేశాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక-స్నేహపూర్వక పరిరక్షణ రిజర్వ్‌గా అభివృద్ధి చేయడానికి ఈ ప్రతిపాదనను పంపనున్నారు. రిమోట్ సెన్సింగ్ మరియు జీఐఎస్ వంటి సాంకేతికతను ఉపయోగించి సరస్సు యొక్క భౌతిక, జీవ మరియు రసాయన పారామితులను పర్యవేక్షించనున్నారు. పర్యటాటకులు ఈ ప్రదేశాన్ని సందర్శించి, ఇక్కడి అనుభూతులను ఆస్వాదించేందుకు గానూ వారిపేర్లను నమోదు చేసుకోవడానికి వీలుగా కొండకర్ల అవ మిత్ర (కేఏఎం) అనే మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నారు.

చిత్తడి నేలల సంరక్షణ, నిర్వహణ, అభివృద్ధి కోసం అనకాపల్లి కలెక్టర్ చైర్మన్‌గా ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేశారు. ఈ కమిటీలో వ్యవసాయం, ఉద్యానవనం, అటవీ, నీటిపారుదల, విద్య, పర్యాటకం మరియు మత్స్య శాఖలకు చెందిన ఇతరులను కూడా నియమించారు. కార్పొరేట్ సంస్థల ప్రమేయంతో సీఎస్ఆర్ నిధులను వినియోగించి అనేక కార్యక్రమాలు చేపడతామని ఇటీ-వల జరిగిన ఈకమిటీ సమావేశంలో అనకాపల్లి కలెక్టర్ రవి పట్టంశెట్టి చెప్పారు. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నిపుణుడు రాజా బండి మాట్లాడుతూ, సమర్థవంతమైన పరిరక్షణ ప్రయోజనాల కోసం చిత్తడి నేలల దీర్ఘకాలిక డేటాను సేకరించాలని సూచించారు. దీనిపై స్థానిక యువతకు అవగాహన కల్పించడానికి మార్గదర్శకుడిగా తాను వ్యవహరిస్తానని కూడా హామీ ఇచ్చారు. దీనిద్వారా వారికి స్థిరమైన జీవనోపాధిని అందించడానికి పక్షుల గైడ్‌లుగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నాడు. చిత్తడి నేల అంచున కొబ్బరి మరియు అటవీ చెట్ల పెంపకం, సరస్సు సరిహద్దును స్థిరీకరించడానికి, సరైన సరిహద్దును గుర్తించడానికి మరియు స్థానిక ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి ఈ కొండకర్ల ఆవ ప్రాజెక్టు ఎంతగానో దోహదపడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.







# స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని భారీ ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , జిల్లా కలెక్టర్ శశాంక .



మహబూబాబాద్, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉత్సాహ పరుస్తూ ర్యాలీ లో కొద్దిసేపు బుల్లెట్ బండి నడుపుతూ సందడి చేశారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల స్పూర్తితో వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

ఆగస్ట్ 8 నుంచి 22 వరకు జరిగే కార్యక్రమాల్లో కచ్చితంగా ప్రజలంతా భాగస్వాములు కావాలి

ప్రతి ఇంటింటా వాడవాడలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయాలి

భారత దేశ స్వతంత్ర స్పూర్తిని చాటి చెప్పేలా గ్రామ గ్రామాన, వాడవాడలా.. అద్భుతంగా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నది.

స్వతంత్ర భారత ఉద్యమ స్పూర్తి ని ప్రజలకు తెలియచేయాలి

ఆనాటి ఉద్యమ నేపథ్యం భావి తరాల కు అర్థం చేయాలి

ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహించాలి

16వ తేదీన సామూహిక స్వతంత్ర జాతీయ గీతాలోపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎస్పీ శరత్ పవర్, మున్సిపల్ కమిషనరు గుండె బాబు, ఈజీఎస్ డైరెక్టర్ వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య ,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు , శ్రీనివాస్ రావు, పెద్దమంగ్యా తండా సర్పంచ్ జాటోత్ శారద రమేష్,

ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న అధ్యక్షులు ఈదురు ఐలయ్య



మహబూబాబాద్, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు చిట్యాల గ్రామంలో షెడ్యూల్ లో భాగంగా పాక యాకయ్య ఇంటి నుండి ఎస్సి కాలనీ వరకు జాతీయ జెండాలతో పెద్దవంగర టి.ఆర్.యస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మరియు గ్రామ ప్రజలు, నాయకులతో కలిసి ఫ్రీడమ్ ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి రాజు, ప్రధానోపాధ్యాయులు వెంకన్న,నరేష్, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు దేశెట్టి మహేష్, తెరాస గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మొగులగాని హరీష్, గ్రామ పార్టీ కార్యదర్శి వల్లపు పరమేష్, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు ఈదురు సోమయ్య, యుపిఎస్ విద్య కమిటీ చైర్మన్ పోతుగంటి శ్రీశేలం,మాజీ వార్డు సభ్యులు ఈదురు సోమల్లు, ఈదురు వెంకన్న, మండల యూత్ నాయకులు దేశెట్టి వెంకటేష్, యూత్ నాయకులు కొయ్యేడి ముకేశ్ , కట్కూరి నరేష్, పాస్టర్ డేవిడ్ రాజు,ఆకుతోట ఆదిత్య, ఈదురు పరుశరాములు,గుడ్ల వంశీ, అశోక్, అంగన్వాడీ టీచర్లు ఈదురు శోభ, పాక దుర్గ, విఓఎలు తోట స్వాతి,ఈదురు నరేష్, ఈదురు యాకయ్య, ఈదురు సురేష్, ఈదురు అఖిల్, అనపురం రాకేష్, సాయి, పాక గణేష్, మొగులగాని సాగర్, విద్యార్థులు, మహిళాలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## స్వతంత్ర భారత వజ్రోత్సవ ఉత్సాహంగా పోలీసు క్రీడలు: అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్



ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): స్వతంత్ర భారత వజ్రోత్సవ ఉత్సవాలల్లో ఫ్రీడమ్ కప్ పేరుతో నిర్వహిస్తున్న క్రీడలలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారని అడిషనల్ డీసీపీ లాఅండ్ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్ అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో పోలీస్ సిబ్బందికి ఆటల పోటీల నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న 10 టీమ్ లు వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు.

ఫ్రీడమ్ కప్ పేరుతో ఆటల పోటీల నిర్వహించి ఆగస్టు 18 ఫైనల్ క్రీడల నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఏసీపీలు రామోజీ రమేష్, అంజనేయులు, భస్వారెడ్డి, ప్రసన్న కుమార్, వెంకటస్వామి, ఆర్ ఐలు, సిఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.

## వజ్రోత్సవాలు సందర్భంగా దేశభక్తి గీతాలను ఆలపించిన కళాకారులు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నృత్య కళా నికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయం నందు 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలకు కళా కారులందరం కలిసి ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి దేశ భక్తి నినాదాలు చేయనైనది దేశ భక్తి గీతాలను ఆలపించారు అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోశెట్టి మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గోవడం కళా కారుల అదృష్టం అన్నారు మహాత్మా గాంధీ పోరాటానికి స్ఫూర్తి స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొన్న మాహాను బావుల త్యాగాల గూర్చి తెలియ జేయవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు జిల్లా మహా భారత రంగస్థలం కళా కారుల అధ్యక్షులు బొడ్డు రాములు మాట్లాడుతూ ఆజాద్ కా అమృత మహోత్సవంకార్యక్రమం లో పాల్గోవడం చాలా సంతోషం అన్నారు సీనియర్ కళా కారులు సోమి నేని బాలు, కనపర్తి హనుమాండ్లు, వారాల దేవయ్య, కీసర నర్సింగం, మాను వాడ లక్ష్మి నారాయణ, సావన పెల్లి శ్రీనివాస్ ఆడెపు చందు, నాయిని సత్యనారాయ రెడ్డి, ఎర్ర రవి రాజా మామిండ్ల సత్తయ్య, కనికరపు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## నేర పరిశోధనలో పోలీసులకు అవార్డులు.. దేశవ్యాప్తంగా 151 మంది ఎంపిక

న్యూఢిల్లీ, ఆగష్టు 14: నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ సిబ్బందికి ప్రతి ఏటా ప్రదానం చేస్తున్న కేంద్ర హోం మంత్రి "ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్" అవార్డుకు 2022 ఏడాదికి గాను దేశవ్యాప్తంగా 151 మంది ఎంపికయ్యారు. 2018 నుంచి యూనియన్ హోం మినిస్టర్ "ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్" అవార్డును అందజేస్తున్నారు. నేర పరిశోధనలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో కేంద్ర హోంశాఖ ఈ అవార్డులను ప్రధానం చేస్తోంది.2022 సంవత్సరానికి ఎంపికైన 151 మందిలో సీబీఐ నుంచి 15 మంది అధికారులున్నారు. వీరితో పాటు మహారాష్ట్ర పోలీసు శాఖ నుంచి 11 మంది, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ పోలీసు విభాగాల నుంచి 10 మంది చొప్పున, కేరళ , రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ పోలీసు శాఖల నుంచి తలా 8 మంది చొప్పున అవార్డులకు ఎన్నికయ్యారు. అవార్డులకు ఎంపికైన వారిలో 28 మంది మహిళా పోలీసు అధికారులు ఉన్నారు. మెడల్స్ పొందినవారిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పోలీసు విభాగాల్లో పనిచేస్తున్నవారితో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐలో పనిచేస్తున్న తెలుగువారు కూడా ఉన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యతను చాటాలి

### – కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్

ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): "స్మార్ట్ కిడ్జ్" పాఠశాలలో "స్వతంత్ర భారత వజ్రోత్సవ" వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అదేవిధంగా చిన్నారులకు మొక్కలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అదేవిధంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపులో భాగంగా చిన్నారులు తమ ఇంటి మీద జాతీయ జెండాను ఎగరవేయాలని కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ చిన్నారులకు పిలుపునిచ్చారు. చిరుప్రాయం నుండే చిన్నారులు దేశభక్తిని కలిగి ఉండాలని స్నేహభావం పెంపొందించుకోవాలని జాతి సమగ్రతను కాపాడాలని, దేశాన్ని కాపాడే సైనికులుగా తయారవ్వాలని, నాడు దేశ స్వాతంత్ర పోరాటం కోసం ఎంతో మంది మహానుభావుతున్న ప్రాణాలను అర్పితం చేశారని, వారు త్యాగఫలంతోనే స్వాతంత్రం సిద్ధించిందని, స్వతంత్రం వచ్చి నేటికి 75 ఏళ్ల అయినా సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని దీనిలో భాగంగానే ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగరవేసి జాతి సమగ్రతను చాటాలని ముఖ్యమంత్రి కేసీఆర్ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, స్వాతంత్ర ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో శాంతియుత వాతావరణం లోనే స్వాతంత్ర పోరాటం నిర్వహించారని మహాత్మా గాంధీని అదేవిధంగా స్వతంత్ర కోసం పోరాటం చేసిన మహానుభావులను విద్యార్థులు ఆదర్శంగా



తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింత నిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలు వైభవోపేతంగా దిగ్విజయం చేయాలి

### గాల్లోకి వదిలిన బెలూన్

### వందేమాతరం , భారత్ మాతాకీ జై నినాదాలతో మార్మోగిన ఫ్రీడమ్ ర్యాలీ

### మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపుమాధవిరాజు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలనువైభవోపేతంగా దిగ్విజయం చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు వేములవాడ పట్టణంలో భారత వజ్రోత్సవాల్లో భాగంగా పట్టణ వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవిరాజు ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. భారత్ మాతాకీ జై ,సారే జహాసె అచ్చా హిందూ సితా హమార అనే నినాదంతో మారుమోగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంత్రి కేసీఆర్ పిలుపు మేరకు మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నందున భారత వజ్రోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే శనివారం గుడి ముందర నుండి తిప్పాపూర్ బస్టాండ్ వరకు మున్సిపల్ పాలకవర్గ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు నాయకులు,మున్సిపల్,పోలీస్ సిబ్బంది పలు పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ఫ్రీడం ర్యాలీని నిర్వహించి తిప్పాపూర్ బస్టాండ్ లో జాతీయ రంగు గల బెలూన్ ల ను గాల్లోకి ఎగరవేయడం జరిగిందని ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం వల్లే మనకు స్వతంత్రం వచ్చిందని వారిని వారిని స్మరిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఈ వారోత్సవాల్లో పాల్గొనాలని గాంధీ చూపిన అహింసా శాంతి మార్గంలో



నడిచి జాతి సమగ్రతను కాపాడాలని మనకు స్వాతంత్రం వచ్చి75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఎవరి ఇంటి పై వారే భారత జాతీయ జెండా ఎగర వేసుకునే అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు కల్పించాయని భారత గడ్డపై పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు వారి ఇంటి పై ఫ్లాగ్ ఆఫ్ కోడ్ ను అనుసరిస్తూ జాతీయ జెండా గౌరవానికి భంగం కలగకుండా వారి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేసి జెండా గౌరవాన్ని దేశభక్తిని ప్రపంచానికి తెలియజేయాలని ప్రజలు పెద్ద ఎత్తున ఈ వజ్రోత్సవాల కార్యక్రమాలలో పాల్గొని రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యామ్ సుందర్ రావు , కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,నాయకులు ప్రతాప రామకృష్ణ ,పుల్కం రాజు ,నరాల దేవేందర్ ,పోలీస్ శాఖ వారు,మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు,పలు పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### – ముగ్గురికి గాను రూ.2.80 లక్షల విలువైన చెక్కులు పంపిణీ.

ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సిఫార్సుతో వివిధ వ్యాధి బాధలతో వివిధ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్న బాధితులకు కూసు మంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కృషితో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు.

నగునూరి పొట్టయ్య కి 1లక్ష రూపాయలు, కప్పుల మధు కి 1లక్ష రూపాయలు, సువర్ణ కంటి మానస- లక్ష్మయ్య కి 80 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న



సర్పంచ్ కొండ సత్యం, ఎంపీటీసీ అంబాల ఉమ శ్రీనివాస్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డు నరేందర్, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ చెన్న వెంకన్న, ఐతగాని చిన్న నర్సింహా రావు, బాలేబోయిన రమేష్, ఐతగాని రాజీవ్ గోపగాని ముత్తయ్య, కొండ వెంకన్న, మడిపల్లి ప్రసాద్, నరేష్, సాంబ, సాయి గోపి, గోపాలకృష్ణ, వీరెందర రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కవాతు ప్రాక్టీస్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): ఆగస్ట్15 తేదీ సోమవారం నాడు జరుగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భారతదేశ మువ్వెన్నల పతాకానికి వందనం సమర్పించే స్వాతంత్ర దినోత్సవ పవిత్ర కార్యక్రమానికి శనివారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సాయుధ బలగాల కవాతు ప్రాక్టీస్ ను హాజరై పోలీస్ ల గౌరవా వందనాన్ని స్వీకరించి సాయుధ బలగాల పోలీసుల కవాతు ప్రాక్టీసును జిల్లా ఎస్పీ పరిశీలించారు. అనంతరం అధికారులకు కవాతు సిబ్బందికి పలుసూచనలు చేశారు. పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్,కుమారస్వామి, మరియు ప్లాటున్స్ కమెండేట్ లుగా అర్.ఎస్.ఐలు సాయి కుమార్, శ్రావణ్ వ్యవహరించనున్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్, సి.ఐ అనిల్ కుమార్,ఆర్.ఐ యాదగిరి గారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## ట్రైకార్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన బాదావత్ లక్ష్మణ్ నాయక్



ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఏర్పాటుచేసిన ట్రైకార్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తెరాస సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత కెసిఆర్ ఆశీస్సులతో ట్రైకార్ చైర్మన్ గా నియమితులైన ఇస్లావత్ రామచంద్రనాయక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కెసిఆర్, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అడుగుజాడల్లో నడుస్తూ గిరిజన సమాజానికి మంచి చేకూరే విధంగా, గిరిజన జాతి అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిసిసి చైర్మన్ వాలియ నాయక్, పాండురంగ నాయక్, తెరాస సీనియర్ నాయకులు రమణ నాయక్, రాంబాబు నాయక్, యాదిగిరిగుట్ట టెంపుల్ ఆర్కిటెక్చర్ మోతిలాల్ నాయక్, జయరామ్ మహారాజ్, ఎస్టిఐ గిరిజన ఎంప్లాయిస్ అధ్యక్షులు సూర్యం నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలుగా విలాసాగర్ విద్యార్థులు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు (వజ్రోత్సవాలు) పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు "స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ" వేడుకలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు శనివారం బోయినిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ బాలికల ( సీనియర్) , బాలుర జూనియర్ విభాగంలో విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్ ,జెడ్పిటిసి కత్తెరపాక ఉమ కొండయ్య , సర్పంచ్ లతశ్రీ శంకర్ తో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు విజేతలకు బహుమతులు అందజేసి విద్యార్థులతో పాటు వాలీబాల్ లో మేళకువలు నేర్పిన వ్యాయమ ఉపాధ్యాయులు టి.మధుకర్ రెడ్డి ని అభినందించారు.

## లింగగూడెం గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ఫ్రీడమ్ ర్యాలీ

ఖమ్మం, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలంలోని లింగగూడెం గ్రామ పంచాయతీ బస్వాపురం గ్రామాల్లో స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఐకెపి మరియు ప్రాథమిక మరియు అంగన్వాడీ సిబ్బందితో ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వింజం విజయ, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, అరుణ, రమణ, రాణి, రాంబాబు, నాగరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

